కేంద్రం బీసీ బిల్లును ఆమోదించకుంటే ఉద్యమం

మాట్లాడుతున్న జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

కాచిగూడ, ఏప్రిల్ 1: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో 42 శాతం బీసీ బిల్లును ఆమోదించక పోతే తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. అగ్రవర్ణాలకు 10 శాతం కల్పించిన కేంద్ర ప్రభుత్వం అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో శాసనసభ చేసిన తీర్మానాన్ని ఆమోదించాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, నాయకులదేనని, లేనియెడల బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులను రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కేంద్ర బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వగా, ముస్లిం రిజర్వేషన్ల సాకుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఆరుగురు పార్లమెంట్ సభ్యులదేనని హెచ్చరించారు.

రూ.89 కోట్ల ఆస్తి పన్ను వసూలు

టార్గెట్ పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న అధికారులు

అబిడ్స్ జీహెచ్ఎంసీ భవనం

అబిడ్స్, ఏప్రిల్ 1: జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ కార్యాలయం పరిధిలో ఆస్తి పన్ను వసూలు టార్గెట్‌ను అధికారులు పూర్తి చేశారు. మార్చి 31 లోపు 90 కోట్లు పన్ను వసూలు చేయాలని అధికారులు టార్గెట్ గా నిర్ణయించుకున్నారు. 89 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేశారు. ప్రధానంగా హౌసింగ్ బోర్డ్ కార్యాలయాలకు సంబంధించిన రూ.10 కోట్లు అయిందని అధికారులు తెలిపారు. 14వ సర్కిల్ కార్యాలయం పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ భవనాలు, వ్యాపార సముదాయాలు ఉన్నాయి. బకాయి పడిన పన్ను వసూలు చేసేందుకు గాను అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య నేతృత్వంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఆస్తి పన్ను వసూలు టార్గెట్ పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సర్కిల్ కార్యాలయం పరిధిలోని బకాయి పడిన పన్ను మొత్తం రూ.89 కోట్లు వసూలు కావడంపై ఉన్నతాధికారులు సర్కిల్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

ఎల్రీబర్డ్ పథకం ప్రారంభం..

జీహెచ్ఎంసీ ఎర్లీబర్డ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈసారి కూడా ఏప్రిల్‌లో ఆస్తి పన్ను చెల్లించే వారికి ఐదు శాతం రిబేటు ఇవ్వనున్నట్లు అధికారులు ప్రకటించారు. పన్ను చెల్లించే వారు ఏప్రిల్ 30 లోపు చెల్లిస్తే రిబేటు ఉంటుందని ప్రకటించడంతో ఎర్లీబర్డ్ పథకం ద్వారా పన్ను చెల్లించేందుకు ఆస్తిపన్నుదారులు ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రెండోతేదీ నుంచి పథకంలో భాగంగా చెల్లింపులు జరుగుతాయి. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీ కోరారు. నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బకాయి పడినవారు వెంటనే పన్ను చెల్లించి రిబేటు పొందాలని కోరారు. ప్రతిసారి మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎర్లీబర్డ్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

కాచిగూడ : డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్ అన్నారు. కృష్ణనగర్‌లో ఉన్న మట్టికుప్పలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయగా.. స్పందించిన కార్పొరేటర్ మంగళవారం జీహెచ్ఎంసీ సిబ్బందితో కుప్పలను తొలగించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికారులు త్వరితగతిన పను లు చేయాలని కోరారు. కార్యక్రమంలో బస్తీవాసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు

మెహదీపట్నం : ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ మంగళవారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మెహిదీపట్నం : రంజాన్‌ను పురస్కరించుకొని మంగళవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌ను ఎంఐఎం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎండీ నసిరుద్దీన్, స్వామి యాదవ్, సీనియర్ నాయకులు సునంద, శారద పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

అంబర్ పేట : ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమి శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అంబర్‌పేట అసెంబ్లీ శ్రీరామనవమి ఉత్సవ సమితి కన్వీనర్ డా.ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. డీడీ కాలనీలోని అహోబిల మఠం వద్ద శోభాయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. గౌతమ్ రావు మాట్లాడుతూ.. మన చరిత్రలో శ్రీరామనవమికి ఘనత ఉందన్నారు. హిందువులు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చెయ్యాలని గౌతమ్ రావు కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్, నాయకులు అజయ్, కృష్ణగౌడ్, శ్యామ్ రాజ్, రమేశ్‌యాదవ్, బుచ్చిరెడ్డి, జగన్, రామ్ రెడ్డి, దత్తు, అచ్చిని రమేశ్, గోవర్ధన్ రెడ్డి, అడపా చంద్రమౌళి పాల్గొన్నారు.

డీడీ కాలనీ అహోబిల మఠం వద్ద పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

మెహిదీపట్నం : నాంపల్లి ఎమ్మెల్యే మజిద్ హుస్సేన్‌కు ఎంఐఎం కార్పొరేటర్లు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ఖాద్రీ నానల్ నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

నాంపల్లి ఏరియా దవాఖానలో రోగులకు షీర్ కుర్మా పంపిణీ చేస్తున్న నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్

బీసీ బిల్లుకు మద్దతుగా చలో ఢిల్లీ..

కాచిగూడ, ఏప్రిల్ 1:: తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ.. చలో ఢిల్లీ కార్యక్రమానికి మంగళవారం సాయంత్రం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎమ్మెల్యేలు శ్రీహరి, ఐలయ్య, శంకర్ ప్రకాశ్ గౌడ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రఘుపతి బయలుదేరారు. మంత్రులు మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

కులం అభివృద్ధికి పాటుపడండి



మాట్లాడుతున్న చీర శ్రీకాంత్. చిత్రంలో అరుణ్‌కుమార్, నరసింహ తదితరులు

అబిడ్స్, ఏప్రిల్ 1 : కురుమ సంఘానికి ఏరోజు కూడా సేవ చేయని కొందరు పనిగట్టుకొని బురద చల్లేందుకు ప్రయత్నించడం బాధాకరమైన విషయమని, కులంపై దుష్ప్రచారాలు మానుకొని, కులం అభివృద్ధికి ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం మీడియా కమిటీ చైర్మన్ చీర శ్రీకాంత్ కురుమ పేర్కొన్నారు. ముస్లిం జంగ్‌పూల్ వంతెన వద్ద ఉన్న రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయ భవనంలో విలేకరుల సమావేశంలో చైర్మన్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం నాయకత్వంలో 12 ఏండ్లలో వేల కోట్ల రూపాయిల ఆస్తులను కూడ పెట్టడంతో పాటు ప్రతినెల 30 లక్షలకు పైగా అద్దె రూపంలో సంఘానికి ఆదాయం వస్తున్నదన్నారు. అటువంటి మల్లేశం పైన కొందరు కక్షగట్టుకొని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని.. ఇది సరైనది కాదని సూచించారు. ప్రతి మండలం, జిల్లా, నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు పూర్తయిన వెంటనే రాష్ట్ర సంఘం ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. సభ్యత్వ నమోదు పొందిన వ్యక్తి ఎన్నికల్లో పాల్గొనవచ్చని తెలిపారు. సమస్య ఉంటే కేంద్ర సంఘం కార్యాలయానికి వస్తే పరిష్కారం చూపుతామని, సోషల్ మీడియా ఉందని వాట్సాప్ , ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో యెగ్గె మల్లేశం పైన అవాస్తవ పోస్టింగ్‌లు చేయడం సరికాదని ఇది కులానికి ద్రోహం చేసిన వారు అవుతారని హెచ్చరించారు.. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కట్ట మల్లేశం, మీడియా కమిటీ ప్రతినిధులు తూముకుంట అరుణ్ కుమార్, ఏ సత్యనారాయణ, కొలుపుల నర్సింహ, కొండల్ రాజు, సీ రాఘవేందర్, మిరియాల విజయలత, ఎం.విజయలక్ష్మి, చిట్టెం శైలేందర్, శ్యామ్ రావు పాల్గొన్నారు.

ఉగాది పండుగ.. మన సంస్కృతికి ప్రతీక

కాచిగూడ, ఏప్రిల్ 1: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉగాది పండుగ నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో వసంతోత్సవం పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు వైభవంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, సంస్కార భారతి అధ్యక్షుడు డాక్టర్ లయన్ సంఘీశెట్టి సత్యనారాయణ, రాగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ వ్యవస్థాపకురాలు పద్మజా శర్మ, పెనుమూడి అతుల్య ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు కె.లక్ష్మీ దుర్గ, అధ్యక్షురాలు పద్మకల్యాణి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్.. మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే తొలి తెలుగు ఉగాది పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో లక్ష్మీ దుర్గ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గోల్నాక : అంబర్‌పేట డివిజన్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రేమ్‌నగర్, ఓల్డేజ్ హోం బస్తీలో లోప్రెషర్ ఇబ్బందులున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం సంబంధిత అధికారులతో కార్పొరేటర్ మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంతోషిచారి, వాసులు పార్వతి, సుగుణ, మంజుల, రజిని, చిట్టి, అశ్విని, పద్మ, ప్రియాంక, శివ, నారాయణ, సూరి పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపద్దు

కాచిగూడ : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్ హెచ్చరించారు. నింబోలిఅడ్డాలో వాటర్ ట్యాంకర్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా మంగళవారం హర్రస్ పెంటకు చెందిన ప్రతీక్ సోన్ కాంబ్లెను తనిఖీ చేయగా పరిమితికి మించి ఆల్కహాల్ తాగి పట్టుబడ్డాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడప రాదని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై అనిల్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్‌ను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఆటస్థలంలో..చెత్తకుప్పలు

వేసవిలోనైనా ఆటలాడేందుకు వీలుగా తీర్చిదిద్దాలని విన్నపం

చార్మినార్, ఏప్రిల్ 1: విద్యతోపాటు మనసిక ఉల్లాసం ముఖ్యమైనదే. దాన్ని గుర్తించే స్థానికంగా ప్లే గ్రౌండ్‌లకు స్థలాలను కేటాయిస్తూ యువత, చిన్నారులు ఆటల్లో రాటుదేలాలని చిన్నప్పటి నుంచే నేర్పిస్తారు. ప్రభుత్వ విభాగాలు ప్రత్యేక టైం కేటాయిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్నది. కొంతకాలమైనా అక్కడ నేర్పిన, నేర్పిన ఆటలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపి భవిష్యత్ ప్రణాళికలు వేసేలా మనసులో నాటుతాయి. అంతలా ప్రాధాన్యమున్నా గ్రౌండ్ లెవల్లో మాత్రం అధికారుల చిన్నచూపుతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

గాంధీ నికేతన్..

గౌలిపురా డివిజన్‌లోని గాంధీ నికేతన్ ప్రాంతంలోని చిన్నగ్రౌండ్ సమస్యలకు నిలయంగా మారింది. స్థానిక చిన్నారులు, యువత క్రీడలు ఆడేందుకు మొగ్గ చూపిస్తే అక్కడ నెలకొన్న సమస్యలు వారి ఆటలు, వారి స్థైర్యాన్ని దూరం చేసున్నాయి. గ్రౌండ్ మొత్తం నిర్మాణ వ్యర్థాలు, చెత్తచెదారంతో నిండిపోయి ఉన్నది. గ్రౌండ్‌లోకి దారితీసే మార్గంసైతం దుర్గంధంగా మారిపోయింది.

రాళ్లురప్పలు చెత్త నిలయంగా గ్రౌండ్

నిరుపయోగంగా ఉన్న బోర్

ఫలితంగా గ్రౌండ్‌లోకి అడుగుపెట్టలేకున్నారు.

వేసవిలోనే ఆటలా.?

ప్రతి సంవత్సరం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిబిరాలను నిర్వహిస్తున్నది. 3 నెలల కాలానికి స్థానిక యువతకు కరాటే, ఫుట్‌బాల్, వాలీబాల్, కోకో, బ్యాడ్మింటన్‌తో పాటుగా వివిధ ఆటల్లో శిక్షణ కల్పిస్తారు. తర్వాత ఇటు వైపు తిరిగి చూడరని స్థానికులు వాపోతున్నారు. క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని అధికారులకు ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మెరుగైన వసతులు కల్పించాలని కోరుతున్నారు.

బీజేపీ బీసీల వైపా..అగ్రవర్ణాల వైపా..?



తెలంగాణ భవన్ వద్ద విలేకరులతో మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్, ఆళ్ల రామకృష్ణ

రవీంద్రభారతి : బీజేపీ, ప్రధాని మోదీ తాను కూడా బీసీ అని గొప్పగా చెప్పుకుంటున్నాడని..మరి ఇప్పుడు తెలంగాణలో నాయకులు బీసీల వైపు ఉంటారో.. అగ్రవర్ణాల వైపు ఉంటారో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానిని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బీసీ సంఘాల నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టం చేసిందని, ఇప్పుడు కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్డ్‌లో పొందపరిచి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. పాలకులు పేదవైపు ఉంటారా? లేక పెత్తందార్లవైపు ఉంటారో తేల్చుకోవాలని ప్రశ్నించారు.

ఈ నెల 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే బీసీ మహాధర్నా విజయవంతం చేయడానికి బీసీ నాయకులు వస్తున్నారని, అన్ని సంఘాలు బాధ్యతగా తీసుకొని హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మేధావుల ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, చింతపల్లి సతీశ్, బడేసాబ్, విక్రమ్‌గౌడ్, అంజన్నయాదవ్, దేవర శివ, రాఘవేందర్, రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రవీణ్ మరణంపై విచారణ జరిపించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

రవీంద్రభారతి,ఏప్రిల్1 : క్రైస్తవ మత ప్రచారకుడు ప్రవీణ్ పగడాల మరణంపై జ్యూడిషియల్ విచారణ, రీ పోస్టుమార్టం నిర్వహించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. నేడు బషీర్‌బాగ్‌లో ఆయన మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం సమీపాన గుర్తుతెలియని మృతదేహం మార్చి 24న అక్కడి పోలీసులు స్వాధీనం చేసుకొని సక్రమంగా పోస్టుమార్టం నిర్వహించలేదన్నారు. ఇది యాక్సిడెంట్ కాదని ప్రణాళితో ఉద్దేశపరంగా చేసిన హత్య అని కృష్ణస్వరూప్ తెలిపారు. ప్రవీణ్ పగడాలను విజయవాడలో కిడ్నాప్ చేసి అత్యంత కిరాతంగా చంపి రాజమహేంద్రవరం రోడ్డుపక్కన హంతకులు పడేశారని ఆరోపించారు. ఈ హత్య వెనుక కాషాయ సంఘ్ పరివార్ సంస్థలకు చెందిన మతోన్మాద శక్తులు. కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎంపీలు.. అక్కడ ప్రభుత్వంలోని కొంత మంది పెద్దలు.. హిందూ మత స్వామీజీల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ఈ కేసు విచారణను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీరుగారుస్తున్నందున హంతకులను రక్షిస్తుందున్న తక్షణమే ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకొని రీపోస్టుమార్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మత ఉన్మాద శక్తులు చేస్తున్న దాడులను ప్రతిఘటన చేయడానికి దళిత క్రైస్తవులు, దళితులు సన్నద్ధం కావాలన్నారు.

కార్యక్రమంలో గోలి నరేశ్, సుంకు శ్రీనివాసులు, చిప్పరి సుబ్బారావు, ప్రవీణ్‌కుమార్, పి.సుచందరావు పాల్గొన్నారు.

'రాజీవ్ యువవికాస్'కు దరఖాస్తు చేసుకోండి

బండ్లగూడ : రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర మంగళవారం తెలిపారు. ఏప్రిల్ 14 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆధార్, కుల , ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆహార భద్రతా కార్డు, దివ్యాంగులు ఉంటే వికలాంగుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.

మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలి

హిమాయత్‌నగర్ : మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 5న మాజీ ఉపప్రధాని బాబూజగ్జీవన్ రామ్,11న మహాత్మా జ్యోతిరావుపూలే, 14న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు.

అలరించిన సత్య హరిశ్చంద్ర నాటకం

ఫిలింనగర్‌లోని రామానాయుడు కళామండపంలో పొత్తూరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్య నాటకోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సురభి కళా నాట్యమండలి ఆధ్వర్యంలో సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శన అలరించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీబీ మాజీ డీజీ పూర్ణచందర్‌రావు హాజరయ్యారు. హరిశ్చంద్రుడిగా దేవనాథ్ సూరి, సురభి నిభిలేష్, చంద్రమతిగా లక్ష్మీశ్రీ, నక్షత్రకుడిగా దుర్గాప్రసాద్ ప్రధాన పాత్రల్లో ఆకట్టుకున్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి సురేష్ కళాకారులను అభినందించారు. – బంజారాహిల్స్

కాచిగూడ / గోల్నాక : గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్ కృష్ణానగర్ లోని ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. నిర్వాహకులు మహేశ్, కార్పొరేటర్ అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు.